ChimataMusic.com

# కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరీ..

**చిత్రం: అడవి రాముడు (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

కుకు కుకు.. కుకు కుకు..

కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరీ..

చిగురాకులు తోరణాలు చిరుగాలి సన్నాయి!!

డుడుం డుడుం.. డుడుం డుడుం..

వసంతుడే పెళ్ళికొడుకు వనమంతా సదండీ..

పూలన్నీ తలంబ్రాలు పున్నమీ తొలిరేయి!!

**చరణం 1:**

తుళ్ళి తుళ్ళి నిన్న మొన్న తూనీగల్లే ఎగిరిన పిల్లదాని కొచ్చిందీ కళా.. పెళ్ళి కళా..

తలపులన్ని వలపులైన చూపులు విరి తూపులైన పెళ్ళికొడుకు నవ్వితే కల.. తళతళ!!

పూలగాలితో రేగిన పుప్పొడి పారాణిగా..

చిలక పాట నెమలి ఆట కలిసి మేజువాణిగా!!

పూలగాలితో రేగిన పుప్పొడి పారాణిగా..
చిలక పాట నెమలి ఆట కలిసి మేజువాణిగా!!

అందమైన పెళ్ళికి అందరూ పేరంటాలే..
అడవిలోని వాగులన్ని ఆనందపు కెరటాలే!!

కుకు కుకు కుకు కుకు..
కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరీ..
చిగురాకులు తోరణాలు చిరుగాలి సన్నాయి!

## చరణం 2:

కన్ను కన్ను కలుపుకున్న కన్నె మనసు తెలుసుకున్న కనుల నీలి నీడలే కథ.. ప్రేమ కథ.. ఆ బుగ్గలలో నిగ్గుదీసి సిగ్గులలో చిలరించి మొగ్గ వలపు విచ్చితే కథ.. పెళ్ళి కథ..

ఇరు మనసులకొక తనువై.. ఇరు తనువులకొక మనువై..
మనసులోని వలపులన్ని మల్లెల విరి పానుపులై!!

ఇరు మనసులకొక తనువై.. ఇరు తనువులకొక మనువై..
మనసులోని వలపులన్ని మల్లెల విరి పానుపులై!!

కలిసి వున్న నూరేళ్ళు.. కలలుగన్న వెయ్యేళ్ళు..
మూడు ముళ్ళు పడిన నాడు ఎదలు పూల పొదరిళ్ళు!!

కుకు కుకు.. కుకు కుకు..
కోకిలమ్మ పెళ్ళికి కోనంతా పందిరీ..
చిగురాకులు తోరణాలు చిరుగాలి సన్నాయి!!

డుడుం డుడుం.. డుడుం డుడుం..

**వసంతుడే పెళ్ళికొడుకు వనమంతా సదండీ..**

**పూలన్నీ తలంబ్రాలు పున్నమీ తొలిరేయి!!**